## గురుదేవుల సందేశము

(తిరుపతి ఆశ్రమము ప్రారంభోత్సవ సమయములో)

పవిత్రమైన తిరుపతిలో శ్రీ రామచంద్రమిషన్ సంస్థయొక్క ఆశ్రమము ప్రారంభోత్సవమునకు మనమందరము హృదయపూర్వకముగా ప్రగాఢ అనుభూతులతో ఈ రోజు యిచట సమావేశమైనాము. మన సంస్థ సహచరుల మరియు సానుభూతిపరుల సంపూర్ణ సహకారముతో యిది త్వరితముగా వృద్ధిచెంది సామాన్య ప్రజానీకము యొక్క ఆధ్యాత్మిక ఉన్నతికి పూర్తి సమర్థతతో పనిచేయు స్థితిలోనుండునని మనము ఆశించెదము.

అనంతుని లేదా సత్‌తత్వమును ప్రాప్తించుకొనుటకై నాచే ప్రతిపాదించబడిన పద్ధతి సత్యపథమార్గముగా ప్రసిద్ధిచెందినది. దురదృష్టవశమున సత్‌తత్వమును ప్రాప్తించుకొనుట సామాన్య మానవుని శక్తికి అతీతమై బహుకష్టమైనదిగా యింతవరకు భావించబడినది. మత పెద్దల బోధనలు మరియు ప్రవచనముల అనుచిత ప్రచారమువలన, ఈ దురభిప్రాయము ప్రతివాని హృదయములోను అంతర్గతముగా స్థిరపడి, ఉన్నతమైన ఆశయములను అపేక్షించుట యించుమించు ప్రతివాని హృదయములోను నిర్వీర్య మైపోయినవి.

దైవము సరళము. ఆయనను సరళమైన విధానములతోనే పొందగలము. దీనికి సహజమార్గము (సత్యపథమార్గము) కట్టుబడి ప్రపంచమునకు పరిచయము చేసినది. ప్రజలు ఈ చిన్ని వాస్తవమును గ్రహించుట ప్రారంభించి వారి దినచర్యలో దానిని చేర్చినచో ఆశ్రమము యొక్క ఉద్దేశ్యము నెరవేరును. నిజము చెప్పవలెనన్న ప్రకృతియొక్క సరళతే ఒక తెరగా మన పురోగతిలో ప్రతిబంధమైనది. సహజమార్గ (సత్యపథమార్గ) విధానములో ప్రశిక్షకుని ప్రాణాహుతి సహకారముతో ఈ శ్రమతోకూడిన కార్యమును సులువుగా నిర్వ ర్తించవచ్చును. మన ఆలోచనలు మరియు చేతలవలన కలిగిన భావముద్రలు మనసునుండి తొలగించినపుడు యోగము స్థిరపడుట ప్రారంభించును. సహజమార్గము (సత్యపథమార్గము) ప్రారంభమునుండి దీనితోనే కొనసాగును.

చివరగా ఈ ప్రయత్నములో దయతోకూడిన ఉదారమైన మనస్సుతో సహాయ సహకారములందించిన ఆత్మస్వరూపులకు నా కృతజ్ఞతను తెలుపుకొనుచున్నాను.

దైవము యొక్క దీవెనలను మీరందరు పంచుకొనెదరు గాక.

* * *

(పూజ్య శ్రీ రామచంద్రజీ మహారాజ్ గారి Showers of Divine Grace లోని "Message of the Master at Tirupati" అను ఆంగ్ల వ్యాసమునకు తెలుగులో స్వేచ్ఛానువాదము.)